- అమెరికాలో భారత విద్యార్థికి చిత్రహింసలు
- ఉత్తర ప్రదేశ్‌లో మొబైల్ టవర్ చోరీ
- 526 రోజులుగా యూపీ నిరుద్యోగుల నిరసన
- కోటాలో మరో విద్యార్థి బలవన్మరణం
- బొగ్గు దిగుమతిపై ఒత్తిడెందుకు: ఈఏఎస్ శర్మ

- లోపలి పేజీల్లో..



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


## నిఫ్టీ.. ఆల్‌టైం హై



తొలిసారి 20,268 వద్ద ముగిసిన సూచీ

ఒకానొక దశలో 20,292 స్థాయికి

67,482 పాయింట్లకు సెన్సెక్స్

> 5


శనివారం SATURDAY 2.12.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+8 Pages: 10+8 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 177 ‖ వెల (Price) రూ.6.50

పంచమి | శనివారం, సూర్యోదయం: 6-30, సూర్యాస్తమయం: 5-40. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ ఋతువు కార్తిక మాసం కృష్ణ పక్షం తిథి: పంచమి సాయంత్రం 5-14 వరకు. నక్షత్రం: పుష్యమి సాయంత్రం 6-54 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 9-18 నుంచి ఉదయం 10-41 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-31 నుంచి ఉదయం 7-15 వరకు. అమృతకాలం: పగలు 11-54 నుంచి పగలు 1-39 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline





పటాన్‌చెరు గీతం విశ్వవిద్యాలయంలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్‌రూముల ముందు ప్రత్యేక పోలీసుల పహారా

# రేపే కౌంటింగ్

## 49 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపునకు పకడ్బందీ ఏర్పాట్లు

- కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత
- 79 నియోజకవర్గాల్లో 75% మించి పోలింగ్
- ప్రతి 500 పోస్టల్ బ్యాలెట్లకు ప్రత్యేక టేబుల్
- ఎక్కడా రీపోలింగ్ అవసరం లేదు: వికాస్‌రాజ్
- మిజోరంలో ఓట్ల లెక్కింపును సోమవారానికి వాయిదా వేసిన కేంద్ర ఎన్నికల సంఘం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సీఈవో వికాస్‌రాజ్

హైదరాబాద్, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోలైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఆదివారం ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమవుతుందని ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిశాయని, ఎక్కడా రీపోలింగ్ నిర్వహించాల్సిన అవసరం ఏర్పడలేదని చెప్పారు. శుక్రవారం ఆయన బీఆర్కే భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. గురువారం రాత్రి వరకు అనేక నియోజకవర్గాల్లో పోలింగ్ కొనసాగిందని తెలిపారు. రాష్ట్రంలో 79 నియోజకవర్గాల్లో 75% కంటే ఎక్కువ పోలింగ్ నమోదైందని పేర్కొన్నారు. పోలింగ్ సరళిని పర్యవేక్షించడానికి వెబ్‌క్యాస్టింగ్ ఏర్పాటు చేశామని చెప్పారు.

### స్ట్రాంగ్‌రూంలకు ఈవీఎంలు

ఎన్నికలు ముగియడంతో ఈవీఎంలు అన్నింటినీ పార్టీ అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలోనే స్ట్రాంగ్‌రూంలకు తరలించామని వికాస్‌రాజ్ వెల్లడించారు. స్ట్రాంగ్‌రూంలకు అన్ని రకాలుగా భద్రత చర్యలు తీసుకున్నామని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. 49 ప్రాంతాల్లో లెక్కింపు కేంద్రాలు ఉన్నాయని వివరించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద నలుగురు ఎన్నికల సిబ్బంది ఉంటారని వెల్లడించారు. కౌంటింగ్ కోసం మొత్తం 1,766 టేబుల్స్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో 500 పోలింగ్ కేంద్రాల కంటే ఎక్కువగా ఉన్న ఆరు నియోజకవర్గాల్లో 28 టేబుల్స్, మిగిలిన నియోజకవర్గాల్లో 14 చొప్పున ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపు కోసం ప్రత్యేకంగా 500 ఓట్లకు ఒక టేబుల్ చొప్పున ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కూడా సమాంతరంగా కొనసాగుతుందని స్పష్టంచేశారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1.80 లక్షల మంది ఎన్నికల సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 2,290 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని, వీరిలో 221 మంది > 2వ పేజీలో

మొత్తం కౌంటింగ్ టేబుల్స్ **1,766**

ఒక్కొక్క నియోజకవర్గానికి ఉండే టేబుల్స్ **14**

6 నియోజకవర్గాల్లో .. కౌంటింగ్ టేబుల్స్ **28**

**ఉదయం 8 నుంచే..**

ఉదయం 8 గంటలకు పోస్టల్ ఓట్ల లెక్కింపుతో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. 8.30 నుంచి ఈవీఎంల లెక్కింపు మొదలవుతుంది. స్ట్రాంగ్‌రూంల వద్ద పటిష్టభద్రతను ఏర్పాటు చేశాం. మొత్తం 40 కంపెనీల కేంద్ర బలగాలు ఈవీఎంల బందోబస్తులో ఉన్నాయి.

- సీఈవో వికాస్‌రాజ్

### 4న రాష్ట్ర క్యాబినెట్ సమావేశం

హైదరాబాద్, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ): ఈ నెల 4న రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానున్నది. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో 4న మధ్యాహ్నం 2 గంటలకు మంత్రివర్గ సమావేశం జరుగనున్నది.

# తగ్గిన పోలింగ్ శాతం

## గత ఎన్నికల కన్నా 2.03 శాతం తక్కువ ఓటింగ్

**2018 ఎన్నికల్లో 73.37%.. ఈసారి 71.34% మాత్రమే**

**గ్రామీణ ప్రాంతాల కన్నా పట్టణాల్లోనే తక్కువ పోలింగ్**

**అత్యధికంగా యాదాద్రి జిల్లాలో 90.36 శాతం**

**కాలు కదపని గ్రేటర్.. కేవలం 47.88% నమోదు**

**ఓటరు నిరాసక్తత సుస్పష్టం**


హైదరాబాద్, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఈ సారి ఓటింగ్ శాతం తగ్గిపోయింది. 2018లో 73.37శాతం పోలింగ్ నమోదుకాగా, ఈ సారి అది 71.34 శాతమే నమోదయ్యింది. మొత్తంగా 2.03శాతం మేర ఓటింగ్ తగ్గిపోయింది. ఈ మేరకు ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ వివరాలు వెల్లడించారు. ఈ సారి పోలింగ్‌లో జిల్లాలవారీగా అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 90.36 శాతం ఓటింగ్ నమోదుకాగా, అత్యల్పంగా హైదరాబాద్ జిల్లాలో 47.88 శాతమే నమోదయ్యింది. ఎన్నికల పోలింగ్ గణాంకాలను పరిశీలిస్తే గ్రామీణ ప్రాంతాలతో పోల్చితే పట్టణ ప్రాంతాల్లోనే > 2వ పేజీలో



**2023లో..**

(పోలింగ్ టాప్-10 జిల్లాలు)

| | |
|---|---|
| యాదాద్రి | 90.36 |
| మెదక్ | 86.73 |
| జనగామ | 86.34 |
| సూర్యాపేట | 85.99 |
| నల్లగొండ | 85.71 |
| మహబూబాబాద్ | 84.83 |
| ఖమ్మం | 83.83 |
| సిద్దిపేట | 83.05 |
| గద్వాల | 82.82 |
| ములుగు | 82.09 |



10, 12 తరగతులకు

### డివిజన్లు ఇవ్వం

గ్రేడింగ్ విధానం అమలుకు చర్యలు

విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకే..

సీబీఎస్‌ఈ కీలక ప్రకటన > 8



### పరీక్ష లేకుండా.. ప్రవేశాలు!

> 6

పీజీ ఇంజినీరింగ్‌కు ఎంట్రెన్స్ లేకుండానే అడ్మిషన్లు

ఉన్నత విద్యామండలి కసరత్తు

టెక్స్‌టైల్ టెక్నాలజీ, మైనింగ్ వంటి ఎంటెక్ కోర్సుల్లో అవకాశం

అధ్యయనానికి కమిటీ ఏర్పాటు



వాణిజ్య సిలిండర్‌పై

### రూ.21 వడ్డన

ఎన్నికల తెల్లారే కేంద్రం పెంపు

ఢిల్లీలో రూ.1,796కు చేరిక

4.6% తగ్గిన జెట్ ఇంధన ధర

> 8



నాగార్జున సాగర్ డ్యాం వద్ద తెలంగాణ వైపు భారీగా మోహరించిన పోలీసుల బలగాలు

# సాగర్‌పై యథాతథస్థితి


## గత నెల 28కి ముందున్న స్థితిని కొనసాగించాలి: కేంద్ర హోంశాఖ

- ప్రాజెక్టు నిర్వహణ కృష్ణా బోర్డుకు అప్పగింత
- డ్యాంపై సీఆర్పీఎఫ్ బలగాలతో బందోబస్తు
- సూత్రప్రాయంగా అంగీకరించిన తెలంగాణ, ఏపీ
- నీటి విడుదల ఆపాలని ఏపీకి కేఆర్‌ఎంబీ ఆదేశం
- డ్యామ్‌పై రెండోరోజూ కొనసాగిన హైటెన్షన్
- ఏపీ అధికారులు, పోలీసులపై కేసుల నమోదు

హైదరాబాద్, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ)/నందికొండ: నాగార్జునసాగర్ డ్యామ్‌పై నవంబర్ 28కి ముందున్న రీతిలో యథాతథ స్థితిని కొనసాగించాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలకు కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రాజెక్టు నిర్వహణను కృష్ణానదీ యాజమాన్య బోర్డు (కేఆర్‌ఎంబీ)కి అప్పగించాలని సూచించింది. అందుకు ఇరు రాష్ట్రాలు సూత్రప్రాయంగా > 5వ పేజీలో

# ఆర్థికంలో శిఖరాగ్రం

## పదేండ్లలో మూడింతలు పెరిగిన జీఎస్‌డీపీ



**గత ఆర్థిక సంవత్సరంలో 13.13 లక్షల కోట్లకు..**

- స్థూల జాతీయోత్పత్తిలో మన వాటా 4.8 శాతం
- పలు రాష్ట్రాలను వెనక్కినెట్టిన తెలంగాణ రాష్ట్రం
- తల'సిరి'లో తెలంగాణ దేశంలోనే నంబర్‌వన్
- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హ్యాండ్‌బుక్ వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ): ఆర్థిక రంగంలో తెలంగాణ అద్భుతంగా పురోగమిస్తున్నది. వయసులో చిన్న రాష్ట్రమైనప్పటికీ దశాబ్దాల చరిత్ర కలిగిన అనేక పెద్ద రాష్ట్రాలను వెనక్కి నెట్టి తిరుగులేని శక్తిగా ఎదిగింది. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పటిష్ఠ ప్రణాళికతో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ఏ రాష్ట్ర ప్రగతికైనా జీఎస్‌డీపీ, తలసరి ఆదాయమే ప్రామాణికం. ఆ రెండింటిలోనూ తెలంగాణకు తిరుగులేదని ఇప్పటికే తేలిపోయింది. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పటి నుంచి తెలంగాణ > 2వ పేజీలో

### మటన్ ముక్కకు ఢోకా లేదు!

**మాంసం లభ్యతలో తెలంగాణ నంబర్ వన్**

- కోడిగుడ్ల లభ్యత, ఉత్పత్తిలోనూ అగ్రస్థానం
- గొర్రెల పంపిణీతో భారీగా మాంసం ఉత్పత్తి
- పశుపోషణ గణాంకాల వార్షిక నివేదిక వెల్లడి

> 5

